క్లుప్తంగా

'చేనేత' సంఘంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి



వినతిపత్రం అందజేస్తున్న చేనేత సంఘం నాయకులు

చౌటుప్పల్ : చౌటుప్పల్ చేనేత సహకార సంఘంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు బుధవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోశిక రవి, గోశిక స్వామి, భిక్షపతి, వనం ధనుంజయ్య, గుర్రం నర్సింహ, కూరపాటి రమేష్, గోశిక నర్సింహ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామంలో హిందుస్తాన్ శానిటరీ వేర్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును బుధవారం ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ రమేష్ బాబు, డాక్టర్ నిఖిత, పాల సంఘం మాజీ చైర్మన్ ఏదునూరి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి, నాయకులు పిట్టల వెంకటేశం, కంపెనీ ఎంప్లాయి శ్రీరాం శివకుమార్, శ్రీరాం జంగయ్య, ఏదునూరి అంజయ్య, జంగ ఐలయ్య, జూపల్లి లింగస్వామి, ఎస్.సత్యనారాయణ, బొల్లెపల్లి స్వామి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మందుల సామేల్



సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని బుధవారం సచివాలయంలో కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఆయన వెంట భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త కూనూరు సుదర్శన్ ఇటీవల మృతి చెందాడు. బుధవారం మృతుడి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు పీవీ శ్యామ్‌సుందర్ పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, కార్యదర్శులు మిర్యాల రాజ్‌కుమార్, జంగిలి సత్యనారాయణ, మద్దెపురి ఐలయ్య, రచ్చ ఆనంద్, బత్తుల మల్లేశం, రాపోలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



రాఘవేందర్ గౌడ్

బొమ్మలరామారం : బొమ్మలరామారం ఎస్‌ఐగా ఎస్‌ఐ రాఘవేందర్ గౌడ్‌ను నియమిస్తూ రాచకొండ పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం బాధ్యతలు స్వీక రించారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ శ్రీనివాస్ రెడ్డిని మీర్ పేట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

విమలమ్మకు నివాళి

వలిగొండ : మండలంలోని వేములకొండకు చెందిన మాజీ ఎంపీటీసీ, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కేశిరెడ్డి దయాకర్ రెడ్డి మాతృ మూర్తి కేశిరెడ్డి విమలమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. విమలమ్మ మృతదేహాన్ని బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సదర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాశం సతి రెడ్డి, కుంభం విద్యా సాగర్ రెడ్డి, గరిసె రవి, సంజీవ రెడ్డి, ఎండి రసూల్, రాములు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త తెల్జూరి అయిలయ్యకు మంజూరైన రూ.2 లక్షల 50వేల ఎల్‌ఓసీని బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, చంద్రయ్య, శ్రీకాంత్, సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

కాలువలు ఇలా.. నీరు పారేదెలా..?

- కంప చెట్లు, చెత్తాచెదారంతో పూడిన కాలువలు
- కనీస మరమ్మతులకు నోచుకోని వైనం
- చెరువులు నిండక ఇబ్బందులు పడుతున్న రైతులు, మత్స్యకారులు



చెట్లతో నిండిపోయిన ఈదుల చెరువు కాలువ



ధ్వంసమైన మేడిపల్లి కత్వ

బొమ్మలరామారం : మండలంలోని షామీర్‌పేట్ వాగు నుంచి పలు చెరువులకు నీరొచ్చే కాలువలు పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా తయారయ్యాయి. మండలంలోని మాచన్‌పల్లి చెక్‌డ్యామ్ వద్ద గల కత్వ నుంచి వరదనీరు కాలువ ద్వారా మర్యాల గ్రామంలోని ఈదుల చెరువు నిండాలి. కానీ మాచన్ పల్లి గ్రామం నుంచి ఈదుల చెరువు వరకు గల కాలువలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండి పూడుకుపోయింది. అదేవిధంగా మేడిపల్లి పెద్ద చెరువు, చిన్న చెరువులకు మైలారం గ్రామంలోని చెక్ డ్యామ్ వద్ద గల కత్వ నుంచి కాలువ ద్వారా వరద నీరు చేరాలి. కానీ మేడిపల్లి కాలువ సైతం కంప చెట్లతో నిండిపోయింది. దీంతో ఏళ్లు మేడిపల్లి పెద్ద చెరువు, చిన్న చెరువు , మర్యాల గ్రామంలోని ఈదుల చెరువులు నిండడం లేదు. కాలువలకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయిందని పలువురు రైతులు, మత్స్యకారులు వాపోతున్నారు.

ఆందోళనలో రైతులు, మత్స్యకారులు

ఈదుల చెరువుతో పాటు మేడిపల్లి పెద్ద, చిన్న చెరువులు నిండితే భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి సాగు సజావుగా సాగుతుంది. అయితే వానాకాలం ప్రారంభమైనా ఇప్పటివరకు కాలువలకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా మర్యాల ఈదుల చెరువును ఆదారంగా చేసుకుని 190 మత్స్యకార కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అయితే చెరువులోకి వరద నీరొచ్చే కాలువలు పూర్తిగా పూడిపోవడంతో ఈ ఏడాది చెరువు నిండే పరిస్థితులు కన్పించడం లేదని పలువురు మత్స్యకారులు వాపోతున్నారు. జీవనోపాధికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలకు మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

కాలువల మరమ్మతులు చేపట్టాలి



ఈదుల చెరువుతో పాటు మేడిపల్లి పెద్ద,చిన్న చెరువులకు ఉన్న కాలువలను మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించాం. వర్షాకాలం ప్రారంభమైనా కాలువల మరమ్మతులు చేపట్టడం లేదు. ఈ ఏడాది చెరువులు నిండకపోతే మత్స్యకార్మిక కుటుంబాలతో పాటు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తది.

– ప్యారారం రాములు, మత్స్య కార్మిక సొసైటీ అధ్యక్షుడు, మర్యాల

నిధులు మంజూరు కాలేదు

మండలంలోని మర్యాల ఈదుల్ల చెరువు, మేడిపల్లి పెద్ద, చిన్న చెరువులు నిండేందుకు షామీర్‌పేట్ వాగు నుంచి గల కాలువల మరమ్మతులు చేపట్టాలని పలువురు వినతులు అందజేశారు. 2020సంవత్సరంలో కాలువల మరమ్మతులు చేపట్టాం. ప్రస్తుతం కాలువల మరమ్మతుల కోసం ఎలాంటి నిధులు మంజూరు కాలేదు.

– రామరాజు ,ఇరిగేషన్ ఏఈఈ, బొమ్మలరామారం

భువనగిరి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : భువనగిరి నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హౌసింగ్ బోర్డు కాలనీ రూ.1.00 కోటి ఎస్‌డీఎఫ్ నిధులతో యూజీసీ అంతర్గత మురికి కాలువ నిర్మాణ పనులు, రూ. 2.00 లక్షలు జనరల్ ఫండ్ నిధులతో యూజీసీ అంతర్గత మురికి కాలువ రిపేర్ల నిర్మాణ పనులు, రూ. 5.00 లక్షలు పట్టణ ప్రగతి నిధులతో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పార్క్‌లోవాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులకు అదేవిధంగా బాహర్ పేట్ రూ.2.00 లక్షలు జనరల్ ఫండ్ తో మురికి కాలువలపై స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజులరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గీతకార్మికులకు సేఫ్టీ మోకులు అందజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రాజు

భువనగిరి రూరల్ : గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందజేయాలని చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ మాటూరి బాల్‌రాజు అన్నారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం పాండాల మైసయ్య అధ్యక్షతన బుధవారం వృత్తిదారుల భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతకార్మికులకు రావాల్సిన ఎక్స్‌గ్రేషియా, గీత కార్పొరేషన్ అందించాల్సిన తాత్కాలిక పరిహారం వెంటనే అందించాలన్నారు. 50ఏళ్ల పైబడిన గీత కార్మికులకు పింఛన్‌లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మట్టి బాల్‌రాజ్, రంగా కొండల్, గడ్డమీది సోములు, కొండా అశోక్, మచ్చ భాస్కర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు కష్టంతో కాకుండా ఇష్టంతో పనిచేయాలన్నారు. ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో అధికారులు ముందుకెళ్లాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమ్యసలను తన దృష్టికి తీసుకరావాలన్నారు. ధరణి సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. యాదాద్రి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా విద్యా సంస్థలను బాగు చేయడానికి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ప్రతి పాఠశాలకు ఒక అటెండర్‌ని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. త్వరలో అది అమలవుతుందని తెలిపారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీల భవనాలను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఏఈకి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి బీర్ల ఫౌండేషన్ అంబులెన్స్‌ను వాడుకోవాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీడీఓ నవీన్ కుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ రమేష్, ఎంపీఓ చంద్రశేఖర్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



భువనగిరి : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



ఆలేరులో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆస్పత్రి వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. రోగులకు పండ్లు, బ్రేడ్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, పార్టీ పట్టణ కమిటి అధ్యక్షుడు కూర వెంకటేష్, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ, సత్యనారాయణ, బాలరాజు, అవెజ్ చిస్తీ, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం ఏ ఎజాస్, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, కౌన్సిలర్ చింతల పాణి సునీత, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ జానుద్దీన్, ఉప్పలయ్య, సతీష్, శ్రీకాంత్, భాస్కర్, ఆంజనేయులు, సాగర్, ఎండీ బాబా, జావిద్, జలీల్, అఖిల్, రమేష్, దీప పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణిబాలనర్సింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, గంగుల వెంకటరాజిరెడ్డి, ప్రభాకర్, గుత్తా నర్సింహారెడ్డి, జెల్ల వెంకటేశం, రామిని రమేష్, కొత్తపల్లి అబ్రహాంకుమార్, సాల్వేరు లింగం, విజయ్, ఆకవరపు మధుబాబు, మీర్జా బషీర్‌బేగ్, గురుకు శివ,అయ్యాడపు నర్సిరెడ్డి, లక్ష్మన్, పెద్దులు, శోభ, ప్రవీన్, బొడ్డు శంకరయ్య, పెద్దగోని వెంకటేశం, రవి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందడి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు ముద్దసాని సిద్దులు, బత్తిని ఉప్పలయ్య, అయిలయ్య, హన్మంతు గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుణి రఘునాథరాజు, సిరబోయిన మల్లేష్ యాదవ్, రేగు చంద్రశేఖర్, మల్లేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, నాగచందర్, భూమండ్ల బంగారి, జంగవెల్లి శేఖర్, కాంబోజు పరుశరాములు, భూమండ్ల మహేష్, ఆలేటి ఉమేష్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణ మహోత్సవం



తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



ఆలయ ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దాతలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం కొనసాగాయి. వేడుకల్లో భాగంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శ్రీసత్యనారాయణస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవాలయానికి వెళ్లేదారిలో జాతీయ రహదారి వద్ద నిర్మించనున్న ముఖద్వారం (ఆర్చి) నిర్మాణ పనులకు దాతలు బొడ్డు సంజీవరెడ్డి–నిర్మల, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి–రేవతి దంపతులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్, తిరందాసు వెంకటేశం, జగన్నాథం, మహేష్, జ్యోస్న, పవిత్ర, రమాదేవి, కామిశెట్టి చంద్రశేఖర్–శ్రీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీదర్ బాబు, ప్రతినిధులు మంచికంటి బాస్కర్‌గుప్త, బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, శంకర్‌రెడ్డి, తాడూరి పరమేష్, బొడిగె బాలకృష్ణ, అంతటి రాము, ఊడుగు రమేష్, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, బొడ్డు రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అందరి శ్రమతోనే అధికారంలోకి కాంగ్రెస్

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



మాట్లాడుతున్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి

అడ్డగూడూరు : ప్రజల ఆశీర్వాదం, పార్టీ శ్రేణుల శ్రమతోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలన్నారు. అంతకుముందు ఏఐసీసీ నాయకుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ పెండెల భారతమ్మ భర్త ఎల్లయ్య(80) ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కప్పల రాజేష్ తండ్రి రాములు, ఆకుల వెంకన్న ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు గుడిపాటి నర్సయ్య, మాజీ మర్కెట్ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య, మోత్కూర్ మండల అధ్యక్షుడు వంగాలసత్యనారాయణ, పూలపల్లి సోమిరెడ్డి, వల్లంభట్ల రవి, గంగరాజు, రమేష్, గూడెపు నాగరాజు, మల్లేష్, రాజశేఖర్‌రెడ్డి, షకీల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మోటకొండూర్: మండలంలోని చాడ, ఇక్కుర్తి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన మోర బాలగంగాధర్‌రెడ్డి, ఇక్కుర్తిలో చక్రవర్తుల శ్రీనివాసాచార్యులను బుధవారం ఆ పాఠశాలల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లోడె చంద్రశేఖర్‌గౌడ్, వంగపల్లి మహేందర్, జంపాల నాగచందర్, కొరటికంటి శ్రీకాంత్, బుగ్గ శ్రీకాంత్, ఎండీ మంజూర్, నోముల వెంకటేష్, ఉపాధ్యాయులు రఘురాంరెడ్డి, రంగనాయకరాజు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించిన కె. మహదేవరెడ్డిని ఆ పాఠశాల 2003–04 బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బూడిద శేఖర్, బోడ అమరేందర్, కోరె అశోక్, సాయిని కిరణ్, గుండు ఆంజనేయులు, చెరుకు నవీన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అర్బన్ బ్యాంకు ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న తడక రమేశ్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పోచంపల్లి అర్బన్ బ్యాంకు ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. బుధవారం బ్యాంక్ చైర్మన్ పదవికి పోటీ పడుతున్న తడక రమేశ్ పట్టణ కేంద్రంలోని గాంధీనగర్, ప్రగతినగర్, కేకే వీధి, రాంనగర్, హనుమాన్‌వాడలో ప్రచారం నిర్వహించారు. తన ప్యానెల్ అభ్యర్థులు ఏలే హరిశంకర్, కొంగరి వెంకటేష్, భారత రాజేంద్రప్రసాద్, రాపోలు వేణు, విడెం జయప్రకాశ్, కడవేరు కవిత, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామితో కలిసి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. చైర్మన్ బరిలో ఉన్న కర్నాటి వెంకటబాలసుబ్రహ్మ తన ప్యానెల్ అభ్యర్థులు ఏలే సుధాకర్, కుడికాల బలరాం, చిక్క కృష్ణ, పిల్లలమర్రి నరేందర్, రాపోలు జ్ఞానేశ్వర్, గుండు కావ్య, పోవానపు శ్రీనివాస్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. సూరెపల్లి రమేశ్, నోముల రఘు ఇతర నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి



ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు, నాయకులు

యాదగిరిగుట్ట: పెండింగ్‌లో ఉన్న పంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, రాష్ట్రం మహిళా రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ పరిధిలోని వర్టూరులో 14 నెలలుగా, చందేపల్లిలో 10 నెలలుగా పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు సిద్దంకి యాదగిరి, నోముల స్వామి, లక్ష్మీపతి, బాలయ్య, సుగుణమ్మ, లక్ష్మమ్మ, ఎల్లమ్మ, మల్యాల యాదగిరి తదితరులున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



మాట్లాడుతున్న సీఐ కొండల్‌రావు

గుండాల : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని యాదగిరిగుట్ట సీఐ ఎం.కొండల్‌రావు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఆయన వెంట ఎస్ఐ యాకన్న, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీటీసీ

భువనగిరి రూరల్ : మండలంలోని నందనం గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు బుధవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నందనం గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు కాంపౌండ్ వాల్, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, వాటర్ ప్లాంట్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాపురం చంద్రమౌళి, మట్ట బాల్‌రాజ్, మాజీ సర్పంచ్ నాగెల్లి సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో చైర్మన్‌కు సన్మానం

మోత్కూరు : మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్‌గా ఎన్నికైన పేలపూడి వెంకటేశ్వర్లను బుధవారం సంఘం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వరలక్ష్మి, సిబ్బంది నరహరి, సందీప్, యాకూబ్, కిషన్‌రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ రికార్డుల తనిఖీ

మర్రిగూడ : పీఏసీఎస్ లావాదేవీలు సక్రమంగా ఉండాలని చండూరు కోఆపరేటీవ్ బ్యాంక్ మేనేజర్ భరత్‌కుమార్ అన్నారు. బుధవారం మర్రిగూడ సహకార సంఘానికి సంబంధించిన లావాదేవీలు, పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేవిధంగా చొరవ చూపాలని సిబ్బందికి సూచించారు. అనంతరం తమకు వేతనాలు అందించాలని కోరుతూ సిబ్బంది మల్లికార్జున్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట సీఈఓ శ్రీనివాస్, సాయి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే తీరుపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా

భువనగిరి రూరల్ : ఎమ్మెల్యే తీరుపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని ఇటీవల కాంగ్రెస్ నుంచి సస్పెండ్ అయిన సీనియర్ నాయకుడు వల్లందాస్ ఆదినారాయణ అన్నారు. పార్టీనుంచి ఎందుకు సస్పెండ్ చేశారో తెలపాలని కోరుతూ బుధవా రం డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్‌రెడ్డినే తనపై చందుపట్ల పీఏ సీఎస్ చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహరెడ్డితో ఫిర్యా దు చేయించి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

పోలీసులకు అనుమానిత వ్యక్తుల అప్పగింత

వలిగొండ : మండలంలోని టేకులాసోమారం లో బుధవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుండగా గ్రామస్తులు వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అనుమానిత వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

చేనేత పథకాలు కొనసాగించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మోత్కూరు : నిలిచిపోయిన పలు చేనేత పథకాలను కొనసాగించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ నుంచి నిలిచిపోయిన చేనేతకు చేయూత, చేనేత మిత్ర, చేనేత బీమా పథకాలను కొనసాగించాలన్నారు. చేనేత పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, చింతకింది సోమరాజు, పారిపల్లి నాగరాజు, జెల్ల సుదర్శన్, జెల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ గుత్త ఉమాదేవిప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. వాచ్యాతండా, పల్లగట్టుతండాలలోని మూత పడిన ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆమె తిరిగి ప్రారంభించారు. పాఠశాలలను ప్రారంభించడంపై తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి, జీహెచ్‌ఎంసీ ఈఈ వాంకుడోతు బన్సిలాల్ పాఠశాలను దత్తతను తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, శ్రీహరి అయ్యంగార్, లింగారెడ్డి, శ్రీనివాస్‌లు, రమాదేవి, చలపతిరెడ్డి, మంచాల దశరథ, లింగస్వామి, నర్సింహ, రమేష్, రత్నునాయక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వాచ్యాతండాలో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ గుత్త ఉమాదేవి

దాతల సహకారం అభినందనీయం



దాతలు అందజేసిన నోట్‌బుక్స్‌తో విద్యార్థులు

మోటకొండూర్: దాతల సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు అన్నారు. మండలంలోని ఇక్కుర్తి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతలు కందుల చిరంజీవి, మహేష్ చారిలు బుధవారం వేర్వేరుగా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగనాయకరాజు, శ్రీనివాసచార్యులు, సంతోషి, కల్పన, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, బోయిని ఝాన్సీ, ఐయిలి సత్యనారాయణ పాల్గొన్నారు.